క్లుప్తంగా

కమిషనర్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్స్

చండూరు : ఫొటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ చండూరు ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీకి గురువారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కొత్త అంజిబాబు, ప్రధాన కార్యదర్శి వర్కాల కిరణ్‌కుమార్, కోశాధికారి ఆంజనేయులు, నల్లస్వామి, మాదగాని రమేష్, తిరుమణి శ్రీశైలం, ఇరిగి రామకృష్ణ, వెంకన్న, ఆడెపు మహేష్, శివ, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ: యువజన కాంగ్రెస్‌లో మంచి వక్త అయితే కాంగ్రెస్‌లో నాయకుడిగా ఎదిగేందుకు అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో యంగ్ ఇండియాకే బోల్ సీజన్–5 పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, తిరుగుడు రవి యాదవ్, షేక్ జహంగీర్ బాబా, జాల మణికంఠ స్వామి, వల్కి దిలీప్, అబ్బనబోయిన రాము యాదవ్, ఏనుగు రఘుమారెడ్డి, కిన్నెర హరికృష్ణ, మల్‌రెడ్డి భానుచందర్‌రెడ్డి, గాలి నాగరాజు, ఎండీ అజారుద్దీన్, మంచి కంటి సిద్ధార్థ, కట్టంగూరు ఆనంద్, దాసరి విజయ్, ఆవుల నందిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



బహుమతి అందజేస్తున్న నాయకులు

మునుగోడు: క్రీడా పోటీలతో స్నేహ సంబంధాలతోపాటు శారీరక ధృడత్వం పెరుగుతుందని టీపీటీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఐతగోని విజయ్, డీఎఫ్ఐ జిల్లా జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు గురువారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. డీఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, వరికుప్పల ముత్యాలు, పగిళ్ల మధు, కట్ట ఆంజనేయులు, వనం సంపత్, కుక్కల బాలస్వామి, బొందు అనిల్, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం



హాకీ క్రీడాకారులను సన్మానిస్తున్న సలీం

నల్లగొండ టౌన్: ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలని 20వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎండీ సలీం అన్నారు. అండర్–19 హాకీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో నల్లగొండ టీంకు ప్రథమ బహుమతి దక్కిన సందర్భంగా గురువారం నల్లగొండ పట్టణంలోని పెద్ద బండ సెంటర్లో హాకీ టీమ్‌ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద బండ ప్రాంతంలో హాకీ క్రీడాకారులు మట్టిలో మాణిక్యంలాగా వెలుగొందుతున్నారని అన్నారు. జనవరి 29 నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు జార్ఖండ్‌లో జరిగే జాతీయ హాకీ పోటీలకు పెద్ద బండ నుంచి ఎంపికైన ఐదుగురు క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు గాదె నరసింహ, కోట సైదులు, నోముల యాదయ్య, పాక లింగయ్య, ఆమంచి శ్రీనివాస్, తెలకలపల్లి శ్రీను, రత్నం యాదయ్య, రావుల మురళి, యాదగిరిరెడ్డి, క్రీడాకారులు సింగం మధు, విఘ్నేష్, గణేశ్, రాకేష్, అఖిల్, జస్వంత్, యాదాద్రి కార్తీక్, అజయ్, వాసు, వినయ్, మధు పాల్గొన్నారు.

అలీమ్‌కు డాక్టరేట్



నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణానికి చెందిన ఎం.ఎ అలీమ్ పీహెచ్‌డీ పూర్తి చేసి తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. దక్షిణ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల ఫుట్‌బాల్ క్రీడాకారుల ఆట నైపుణ్యాన్ని ప్రభావితం చేసే శారీరక, శరీర అభ్యంతర, శారీరక శక్తి అంశాలను విశ్లేషించి ప్రదర్శన అంచనా వేశారు. ఈ పరిశోధనకు గైడ్‌గా డాక్టర్ మరిముత్తు వ్యవహరించారు. అలీమ్ పరిశోధన ఫుట్‌బాల్ క్రీడాకారుల ప్రదర్శన మెరుగుపర్చడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని యూనివర్సిటీ వెల్లడించింది.

మారనున్న తిప్పర్తి రూపురేఖలు

- రూ.9 కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ, సుందరీకరణ పనులు
- మార్చి నెలాఖరు వరకు పూర్తి చేయడమే లక్ష్యం



తిప్పర్తిలో ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు

తిప్పర్తి : ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న తిప్పర్తి మండల కేంద్రం రూపురేఖలు మారనున్నాయి. రోడ్డు విస్తరణతోపాటు సెంట్రల్ లైటింగ్, ఇతర సుందరీకణ పనులతో తిప్పర్తికి మహర్దశ పట్టనుంది. తిప్పర్తి మండల కేంద్రంలో అభివృద్ధి పనులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గత సంవత్సరం ఆగస్టు నెలలో రూ.9 కోట్ల నిధులతో ప్రారంభించారు. అయితే అద్దంకి– నార్కట్‌పల్లి రోడ్డుపై తిప్పర్తి మండల కేంద్రం ఉండడంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉండడం వల్ల పనులు ప్రారంభం కాలేదు. ప్రస్తుతం తిప్పర్తిలో బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయింది. బైపాస్‌లో వాహనాలను అనుమతిస్తుండడంతో తిప్పర్తి మండల కేంద్రంతో ట్రాఫిక్ తగ్గింది. దీంతో ఎట్టకేలకు సుందరీకణ పనులు ప్రారంభించారు.

సెంట్రల్ లైటింగ్, డివైడర్..

తిప్పర్తి మండల కేంద్రంలో ప్రస్తుతం ఉన్న డబుల్ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా విస్తరించనున్నారు. తిప్పర్తి సెంటర్‌లో బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయనున్నారు. నకిరేకల్, నల్లగొండ, మిర్యాలగూడెం వైపు వెళ్లే బీటీ రోడ్లను సీసీగా మార్చనున్నారు. సెంట్రల్ లైటింగ్, రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా సైడ్ డ్రైన్ ఏర్పాటు చేయడం, విద్యుత్ స్తంభాలను మార్చడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేయనున్నారు. బైపాస్ ప్రారంభం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు సెంట్రల్ లైటింగ్, మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులన్నీ మార్చి నెల చివరి నాటికి పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి.

గతంలో వాహనాల రద్దీ ఉండేది



గతంలో రోడ్డు విస్తరణ చేపట్టక పోవడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండేది. ప్రస్తుతం రోడ్డు విస్తరణ చేపట్టడంతో రోడ్డు విశాలంగా మారింది. ప్రయాణికులకు, వాహనదారులకు తిప్పలు తప్పాయి. వీటితోపాటు రోడ్డు మధ్యలో డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టనున్నారు. – వెంకన్న, తిప్పర్తి

సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి



తిప్పర్తి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ, సుందరీకరణ పనులు చేయడం బాగుంది. కానీ వాహనదారులకు, మహిళలకు ఇబ్బందులు లేకుండా సులభ్ కాంప్లెక్స్ కూడా ఏర్పాటు చేయాలి. సులభ్ కాంప్లెక్స్ లేక మహిళలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. –జాకటి ఆనంద్, తిప్పర్తి

మార్చి చివరి నాటికి పనులు పూర్తి చేస్తాం

తిప్పర్తి మండల కేంద్రంలో రూ.9కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ, సుందరీకరణ పనులు ప్రారంభించాం. మార్చి నెల చివరి నాటికి పనులు పూర్తి చేస్తాం. పనులు వేగంగా జరుగుతున్నాయి. –గౌస్ పాషా, ఆర్అండ్‌బీ ఏఈ

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నకిరేకల్ : వినతిపత్రం అందిస్తున్న నాయకులు



కేతేపల్లి : వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నకిరేకల్ : రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన్ అమలు చేయాలని కోరుతూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమురుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు యానాల శంకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బుడిగె సైదులు, బీజేపీ నాయకులు గుడుగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య, యనాల శ్రీనివాస్‌రెడ్డి, గర్రె మురళీమోహన్, చనగాని రాములుగౌడ్, రాచకొండ పెద్దులు, ఉప్పల నాగరాజు, చనగాని సైదులు, వలిశెట్టి రవివర్మ, వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు గురువారం కేతేపల్లి తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. అన్ని రకాల వరి ధ్యాన్యానికి రూ.500 బోనస్ చెల్లించడంతోపాటు రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్, ఎ.అనిత, కూరెళ్ళి వెంకటేశ్వర్లు, టి.నర్సింహాచారి, వి.నాగయ్య, ఎ.చంద్రశేఖర్, పద్మ, మల్లికార్జున్, శంకర్, బొజ్జ సుధాకర్, అఖిల్, కీసరి శంకర్, రాము పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



బహుమతులు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

నల్లగొండ: ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. నల్లగొండ మండలంలోని చిన్న సూరారం గ్రామంలో గురువారం కేవీఆర్ కప్ కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు షీల్డ్, నగదు బహుమతులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించినందుకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్‌ని అభినందించారు. విజేతగా నిలిచిన హాలియా జట్టుకు మొదటి బహుమతిగా షీల్డ్, రూ.25,000 వేల నగదు, ద్వితీయ స్థానంలో నిలిచిన చిన్న సూరారం జట్టుకు షీల్డ్, రూ.12 వేల నగదు, 3వ స్థానంలో నిలిచిన జాజిరెడ్డిగూడెం జట్టుకు షీల్డ్, రూ.7వేల నగదును మోహన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, సంకు ధనలక్ష్మి, గాలి నాగరాజు, బెజవాడ సైదులు, బొడ్డుపల్లి రాజేష్, గోయల్ పాల్గొన్నారు.

రాజ్యాధికార సాధనకు ఉద్యమించాలి

చిట్యాల: బహుజనులంతా ఐక్యమై రాజ్యాధికార సాధన కోసం ఉద్యమించాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నూనె వెంకటస్వామి పిలుపునిచ్చారు. చిట్యాలలో గురువారం జరిగిన బీఎల్ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికార సాధన కోసం మార్చి 15వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీఎల్ఎఫ్ భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు బహుజనులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. బహుజనుడు సీఎం అయ్యేవరకు పోరాటం కొనసాగించాలన్నారు. పీఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగిళ్ల యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బర్రె సంజీవ, మోటి కిష్టయ్య, దొండ నర్సింహయాదవ్, దొండ లింగస్వామి, బొందు కృష్ణయ్య, మేడి గణేశ్, మేడి నర్సింహ, మామిడి శంకర్, మల్లెబోయిన సత్తయ్యయాదవ్, ఆవుల అంజయ్య, బుర్ర యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూనె వెంకటస్వామి

క్రికెట్ కిట్ల పంపిణీ



క్రికెట్ కిట్, టీషర్టులు అందజేస్తున్న నూక కిరణ్

శాలిగౌరారం: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని పెర్కకొండారం గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే స్థానిక క్రికెట్ జట్టుకు గురువారం గ్రామానికి చెందిన తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు నూక కిశోర్ క్రీడా కిట్, టీషర్టులు అందజేశారు. ఈ సందర్భంగా నూక కిశోర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన క్రీడాకారులు పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించాలన్నారు. ఈ క్యార్యక్రమ ంలో బండమీది రమేశ్, భిక్షం, నిర్వాహకులు నూక మిత్రసేన్, దేవరకొండ వెంకన్న, శీలం రమేశ్, దండెంపల్లి శివ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జనార్దనశర్మ సేవలు చిరస్మరణీయం

మిర్యాలగూడ అర్బన్ : జర్నలిజానికి నందిబట్ల జనార్దనశర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని సీనియర్ పాత్రికేయుడు హమీద్, టీపీసీసీ నాయకుడు పగిడి రామలింగయ్యయాదవ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన జనార్దనశర్మ ప్రథమ వర్ధంతిలో సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జనార్దనశర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనార్దనశర్మ జర్నలిజాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి గొప్ప మానవతావాదిగా నిలిచారని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకుడిగా ఎనలేని సేవ అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎండీ.అస్లాం, కిలిమెల నాగయ్య, నాజీం, అన్నెబోయిన మట్టయ్య, మనోజ్‌కుమార్, అయ్యూబ్, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, జయరాజ్, నాగారాజు, తెలంగాణ ఉద్యమ నాయకులు అంబటి నాగయ్య, డేగ వీటి, హరి, హనుమయ్య, పట్టణంలోని జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

‘లయన్స్’ సేవలు అభినందనీయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



సోలార్ ఫెన్సింగ్, సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : లయన్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నెలకొల్పి బడుగు బలహీన వర్గాల వృద్ధులకు ఆసరాగా నిలవడం అభినందనీయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలం తాటికల్ శివారులో లయన్స్ ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ ఫెన్సింగ్, సీసీ కెమెరాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. లయన్స్ వృద్ధాశ్రమానికి తన వంతుగా రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఆశ్రమానికి తాగు నీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాంమోహన్‌రావు, యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, వృద్ధాశ్రమం వ్యవస్థాపకుడు డాక్టర్ యానాల మోహన్‌రెడ్డి, క్లబ్ ప్రతినిధులు కందాల పాపిరెడ్డి, ఎర్ర శంభులింగారెడ్డి, బాణాల రాంరెడ్డి, రాములు, కృష్ణమూర్తి, సూర్యకుమార్, రమాదేవి, స్వప్నారెడ్డి, రఘునమ్మ, ప్రకాష్‌రావు, శివకోటి ఆంజనేయులు, నారాయణ, వెంకటేశ్వరావు, వరకాంతం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



చిత్రపటం ద్వారా ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వివరాలు తెలియజేస్తున్న అధికారులు

శాలిగౌరారం: రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని మూడు మండలాల పరిధిలో గల ఎనిమిది గ్రామాలకు సాగునీటిని అందించే »అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం«కు సంబంధించిన లిఫ్ట్‌పైపుల స్టాకు పాయింట్‌ను గురువారం వల్లాల సరిహద్దులో ఆయన పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం రూ.101.62 కోట్లు మంజూరు చేసిందని, రూ.65.63 కోట్లకు పనులు చేపట్టేందుకు మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ టెండర్ దక్కించుకుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా నకిరేకల్ మండలంలో ఐదు గ్రామాలకు, కట్టంగూరు మండలంలో ఒక గ్రామానికి, శాలిగౌరారం మండలంలో రెండు గ్రామాల్లో 8058 ఎకరాలకు సాగునీరందనుందన్నారు. అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంతో పాటూ బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పనులు కూడా ప్రారంభమైతే శాలిగౌరారం మండలం పూర్తిస్థాయిలో సాగునీటి వనరు మండలంగా మారనుందన్నారు. దీంతో తుంగతుర్తి నియోజకవర్గం వందశాతం ఆయకట్టుగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, డైరెక్టర్ పడాల రమేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, ఎస్ఎల్‌బీసీ ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరెడ్డి, డీఈలు శ్రీనివాస్, విఠలేశ్వర్, ఏఈ రాజశేఖర్, షేక్ ఇంతియాజ్, భూపతి వెంకటేశ్వర్లు, బుడిగె వెంకటేశ్వర్లు, రామలింగయ్య, నూక కిశోర్, శ్రీనివాస్, దేవేందర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నార్కట్‌పల్లి: చెరువుగట్టు జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందించారు. గురువారం బ్రహ్మోత్సవాలపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. లక్ష్మణ్, శివకుమార్, సాయికుమార్, కొమ్ము సాయి పాల్గొన్నారు.

రైతు భరోసా సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

మర్రిగూడ : రైతు భరోసా పథకానికి సంబంధించి వ్యవసాయం, వ్యవసాయేతర భూమి, సాగుకు యోగ్యం కాని భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని చండూరు ఆర్డీఓ శ్రీదేవి అన్నారు. గురువారం మండలంలోని శివన్నగూడ, లెంకలపల్లి, మర్రిగూడ, యరగండ్లపల్లి గ్రామాల్లో చేపడుతున్న సర్వేను ఆమె పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్, తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఏఓ హేమలత, డీటీ జూటూరు తారకరామన్, సీనియర్ అసిస్టెంట్ కుడావత్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ సువర్ణ, ఏఈఓలు విజయ్‌కుమార్, అరుణ పాల్గొన్నారు.

నకిరేకల్ : రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డుదారుల ఎంపిక, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నకిరేకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించారు. ఆయా గ్రామాల్లో సాగు, పడావు భూమల వివరాలను సేకరించారు. తహసీల్దార్, జమురుద్దీన్, మండల వ్యవసాయ అధికారి జానిమియా తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: రైతు భరోసా అమలులో భాగంగా సాగులో లేని భూములను గుర్తించేందుకు గురువారం కేతేపల్లి, భీమారం, బండపాలెం గ్రామాల్లో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సాగుకు అనుకూలంగా లేని భూములను గుర్తించేందుకు మండల వ్యాప్తంగా ఈ నెల 20 వరకు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి సాగుకు అనుకూలంగా లేని భూముల తుది జాబితాను సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ బి.పురుషోత్తం, ఆర్ఐ చాంద్‌పాషా, ఏఈఓలు బాలరాజు, ఉమేష్ పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్: మండలంలోని ఈదులూరు, అయిటిపాముల, ఇస్మాయిల్‌పల్లి, పిట్టంపల్లి గ్రామాల్లో రైతు భరోసా పథకం అమలుకుగాను వ్యవసాయ భూముల పరిశీలనను గురువారం రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు చేపట్టారు. పిట్టంపల్లిలో 27 ఎకరాలు, ఇస్మాయిల్‌పల్లిలో 5 ఎకరాలు, ఈదులూరులో 50.28 ఎకరాలు, అయిటిపాములలో 3 ఎకరాల భూములు వ్యవసాయేతర భూములుగా అధికారులు నిర్ధారించారు. తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, వ్యవసాయాధికారి గిరిప్రసాద్, ఏఈఓ పరుశురాములు, భాగ్య, రవి, ఊర్మిళ, పాల్గొన్నారు.

చండూరు, గట్టుప్పల్ మండలాల్లో..

చండూరు (గట్టుప్పల్) : ప్రభుత్వ పథకాల అమలుకు చండూరు, గట్టుప్పల్ మండలాల్లో అధికారులు క్షేత్ర స్థాయి సర్వేను గురువారం ప్రారంభించారు. రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా అబ్ధిదారుల ఎంపికపై సర్వే కొనసాగించారు. కార్యక్రమంలో తహసీల్దారు రాములు, ఏఈఓ కార్తీక్, ఆర్ఐ సురేష్, పంచాయతీ కార్యదర్శి షషీ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు మండలంలో..

మునుగోడు: రైతు భరోసా సర్వే ఎలాంటి తప్పులకు తావులేకుండా పారదర్శకంగా చేపట్టాలని తహసీల్దార్ ఎం.నరేందర్ సూచించారు. గురువారం మండలంలోని గంగోరిగూడెంలో రైతు భరోసా సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగుకు ఉపయోగపడని భూములను గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని సర్వే బృందానికి సూచించారు. ఆయన వెంట ఆర్ఐ రామచంద్రయ్య, ఏఈఓ ఎం.నర్సింహ తదితరులు ఉన్నారు.

నాంపల్లి : రైతు భరోసా సర్వేను పకడ్బందీగా చేయాలని చండూరు ఆర్డీఓ శ్రీదేవి అన్నారు. గ్రామాల్లో వ్యవసాయేతర, వ్యవసాయ భూమలను రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో గురువారం ఆమె పరిశీలించారు. నివేదికను పక్కాగా తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేవాసింగ్, ఆర్ఐ దయాకర్‌రెడ్డి, వెంకటేష్, ఏఈఓ అనూష తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లిలో సర్వే చేస్తున్న అధికారులు



కట్టంగూర్: అయిటిపాములలో భూములను పరిశీలిస్తున్న అధికారులు



నాంపల్లి : సర్వే తీరును పరిశీలిస్తున్న ఆర్డీఓ



నకిరేకల్ : వల్లభాపురంలో రైతుల భూమి వివరాలను సేకరిస్తున్న అధికారులు



మునుగోడు: సర్వే తీరును పరిశీలిస్తున్న తహసీల్దార్ నరేందర్



మర్రిగూడలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

శాలిగౌరారం: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2007–08 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు గురువారం స్థానికంగా ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సన్మానించారు.

నేత్రదానం

రామగిరి(నల్లగొండ): లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఛారిటబుల్ ట్రస్ట్, ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో మృతి చెందిన ముగ్గురు నుంచి గురువారం నేత్రాలను సేకరించారు. నల్లగొండ పట్టణం రవీంద్రనగర్‌కు చెందిన కంకణాల శోభారాణి(58), రామ్‌నగర్‌కు చెందిన కర్నాటి వెంకటేశ్వర్లు(49), హైదరాబాద్ ముసరంబాగ్‌కు చెందిన ఇమ్మడి కృష్ణవేణి (72)ల నుంచి వారి కుటుంబ సభ్యుల అనుమతితో కార్నియా సేకరించారు. కోఆర్డినేటర్ చిరునోముల చంద్రశేఖర్, కౌన్సిలర్ గడిగ హిమబిందుశ్రీనివాస్, డాక్టర్ హరినాథ్, డాక్టర్ పుల్లారావు, జానీ, చిలుకూరి రామకృష్ణ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

నకిరేకల్ : ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలని కోరుతూ నకిరేకల్‌లో ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గురువారం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌కుమార్‌యాదవ్, నాయకులు పుట్ట సత్యనారాయణ, కొత్తపల్లి సైదులు, ఏకుల గణేశ్, మహ్మద్ మొబిన్, షేర్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ఎస్ చీఫ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు